# నంద్యాల లో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు





**పెన్ పవర్, నంద్యాల, జులై 21:**
నంద్యాల గురుపౌర్ణమి. నీ పురస్కరించుకుని ఆదివారం విశ్వనగర్ లోని సాయిబాబా దేవాలయం లో మరియు పొన్నపురం గ్రామంలోని శ్రీ శిరిడి సాయి సత్సంగ జ్ఞాన మందిరం నందు బాబా గారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని గుడికి వచ్చిన భక్తులకు గురు గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన నంద్యాల తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు భూమా బ్రహ్మానందరెడ్డి. అనంతరం గుడికి వచ్చిన భక్తులకు స్వయంగా వడ్డించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మండల టీడీపీ కన్వీనర్ గురునాథ్ రెడ్డి, గోస్పాడు మండల టీడీపీ కన్వీనర్ చంద్ర శేఖర్ రెడ్డి,17 వార్డ్ టీడీపీ ఇంచార్జి పాణ్యం భాస్కర రెడ్డి, బాస్యం వెంకటేశ్వర్లు గౌడ్, మద్దిలేటి, ఎస్.రామిరెడ్డి, అన్నెం చంద్ర శేఖర్ రెడ్డి,18 వార్డ్ టీడీపీ ఇంచార్జి రాంపల్లె రామిరెడ్డి,తోట రామయ్య19 వార్డ్ టీడీపీ నాయకులు మద్దిలేటి,24 వార్డ్ ఇంచార్జి చలపతి,23 వార్డ్ టీడీపీ ఇంచార్జి అమిదెల చందు,విశ్వేశ్వర రెడ్డి,మహేంద్ర రెడ్డి, బోగేశ్వర రెడ్డి,కంకర రమణ, పెద్దకొట్టల కొండా రెడ్డి,తిమ్మా రెడ్డి,వెంకట నాయుడు,మధు మోహన్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
రాయలసీమ
తిరుపతి । చిత్తూరు । అన్నమయ్య । వై.ఎస్.ఆర్ కడప । నంద్యాల । కర్నూలు । అనంతపురం



# మధుమణి ఆసుపత్రి సేవలు ప్రశంసనీయం - నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.



**పెన్ పవర్, నంద్యాల, జులై 21:**నంద్యాల మధుమణి నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో గత 33 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత శస్త్ర చికిత్సల శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం మధుమణి నర్సింగ్ హెూమ్ సమావేశ భవనంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి, కృష్ణ అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో శిబిర నిర్వాహకులు డాక్టర్ మధుసూదన్ రావు, డాక్టర్ నాగమణి, డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ వారం రోజులలో యభై లక్షల విలువ చేసే వందకు పైగా చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సలను పూర్తి ఉచితంగా చేస్తున్నామని, వారం రోజులపాటు ఓపీ సేవలు ఉచితంగా అందించి మందులు కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఈ వారం రోజుల పాటు నిర్వహించే శస్త్ర చికిత్సలను తమతోపాటు దేశంలో పేరెన్నిక గన్న చెవి ముక్కు గొంతు నిపుణులు పాల్గొని చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ వరుసగా 33 సంవత్సరాల పాటు ఉచిత శస్త్ర చికిత్సల శిబిరం నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. డాక్టర్ మధుసూదన రావు నంద్యాలలో కోట్లాది రూపాయల విలువ చేసే అత్యంత ఆధునిక పరికరాలతో నగరాలలోని కార్పొరేట్ స్థాయి వసతులతో ఆసుపత్రి ఏర్పాటుచేసి సాధారణ ప్రజానీకానికి

-4లో

# వర్షాకాలంలో పంట పొలాలలో విద్యుత్ తో రైతన్నలు అప్రమత్తంగా ఉండాలి-ఏఈ కంబగిరి



**బండి ఆత్మకూరు, పెన్ పవర్, జులై 21:**పంట పొలాలలో మోటర్ల దగ్గర రైతన్నలు విద్యుత్తుతో జాగ్రత్తగా ఉండాలనీ, రైతులకు ప్రమాదవశాత్తు ఏదైనా జరిగిన ఎడల అధికారులకు తెలియజేయాలని వెల్లడించాలని బండి ఆత్మకూరు ఏ.ఈ కంబగిరి తెలిపారు. ప్రస్తుతం పడుతున్నటువంటి అత్యధిక వర్షాకాలం కావున విద్యుత్ పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి. గృహాలలో కూడా విద్యుత్ తీగలతో అప్రమత్తంగా ఉండాలని సెలవిచ్చారు. విద్యుత్ స్తంభాల దగ్గరగా నిల్చొన రాదు. తడిచేతులతో తీగలను తాకరాదు. ఇనుప చువ్వలను కూడా తాకరాదు. ఇంటి నివాసాలలో ఉన్నటువంటి చిన్నపిల్లలను కూడా విద్యుత్ వస్తువులను తగలకుండా జాగ్రత్త వహించాలి. ఇంటికి సంబంధించినటువంటి విద్యుత్ పరికరాలను, ఉరుములు మెరుపులు మెరిసే సమయంలో అన్నింటిని ఆఫ్ చేయాలి అని అన్నారు.

# నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి.-రజక సంఘం ఎమ్మార్పీఎస్..మాల మహానాడు డిమాండ్.



**పాములపాడు, జులై 21, పెన్ పవర్ :**చాకలి లింగస్వామి మృతికి కారకులైన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రజక సంఘం ఆల్ ఇండియా ధోబి మహాసంగ్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లెల్ల శ్రీరాములు, మరియు ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా కన్వీనర్ ఎల్ స్వాములు, మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కలబండి అంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా నంద్యాల జిల్లా పాములపాడు మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర మండల రజక సంఘం నాయకులు రామకృష్ణ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నంద్యాల జిల్లా పాములపాడు మండలం ఇస్కాల గ్రామానికి చెందిన చాకలి లింగస్వామి నీ అతి కిరాతకంగా చంపిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, అలాగే ఆ కుటుంబానికి మృతుడు యజమాని కాబట్టి కుటుంబానికి జీవనాధారం మృతుడు లింగస్వామి కాబట్టి 25 లక్షల ఎక్స్రేషియా 5 ఎకరాల వ్యవసాయ భూమిని ఇచ్చి అతని ఇద్దరి ఆడపిల్లలను ప్రభుత్వమే బాధ్యత తీసుకొని ఉన్నత చదువులు చదివించి ఆదుకోవాలని వారన్నారు. అతని భార్యకు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.
మృతుడు చాకలి లింగస్వామి కుటుంబానికి ఎమ్మార్పీఎస్ మాల మహానాడు అండగా ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా నాయకులు ఆత్మకూరు వెంకటేశ్వర్లు, పాములపాడు బి. రామకృష్ణుడు, జే.పెద్దమదిలేటి, సి. ధర్మయ్య , ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గురు పౌర్ణమి వేడుకలు



**- ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన సాయిబాబా**
**- కన్నుల పండుగగా బాబా రథోత్సవ కార్యక్రమం**

**ఆత్మకూరు, జులై 21 ,పెన్ పవర్:** ఆత్మకూరు పట్టణంలోని స్థానిక సాయిబాబా దేవాలయ నందు ఆలయ కమిటీ అధ్యక్షులు సూర్యనారాయణ. శ్రీ రామ చంద్రమూర్తి ఆధ్వర్యం లో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం వేకువజాము నుంచే బాబాకు అభిషేకాలు, అర్చనలతో ప్రత్యేక పూజలు కొనసాగాయి. సాయిబాబా నామస్మరణలతో ఆలయాలు మార్మోగాయి. పట్టణం లోని సాయిబాబా ఆలయాన్ని విద్యుత్ దీపాలు, పూలతో ముస్తాబు చేసి రకాల పుష్పాలతో భక్తులను ఆకట్టుకునేలా అలంకరించారు. బాబా దర్శనం కోసం భక్తులు బారులు తీరి ఆలయం కిటకిటలాడింది. సాయిబాబా, గురు దత్తాత్రేయ స్వామివారికి భక్తులు పాలాభిషేకం చేశారు. అలాగే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సాయిబాబా స్వామి వారికి డప్పు వాయిద్యాలతో, కోలన్న ఆటలతో సాయిబాబా దేవాలయం నుండి బస్టాండ్ మీదుగా గౌడ్ సెంటర్ వరకు రథోత్సవం నిర్వహించారు, అంతే కాకుండా స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులందరికీ మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.



# భారీగా అవినీతి ఆరోపణలున్న వి.కోట రెవిన్యూశాఖను ప్రక్షాళన చేయాలిసిందే!

**ఆడిందే ఆటగా వి.ఆర్.ఓ.ల ప్రవర్తన**

పలమనేరు జూలై 21,(పెన్ పవర్ ):భారీగా అవినీతి ఆరోపణలున్న వి.కోట రెవిన్యూశాఖను ప్రక్షాళన చేయాలిసిందేనని మండల ప్రజలు అంటున్నారు.ఇందుకు గత వైసీపీ ప్రభుత్వంలో ఆడిందే ఆటగా వి.ఆర్.ఓ.ల ప్రవర్తనతో విసిగివేసారి పోయిన మండల ప్రజలు, ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో తమ మనోగతాన్ని బయటపెడుతున్నారు.గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు చెప్పిన విధంగా వాగు,వంక, గ్రామకంఠం,గ్రామనతం, బండ పరంబోకు భూములను నాయకులకు అప్పనంగా కట్టబెట్టి, ఎన్నో అక్రమాలకు పాల్పడ్డ వీఆర్వోలపై చర్యలు తీసుకొని, బదిలీ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.
వి.కోట మండల పరిధిలో 25 సచివాలయాలు ఉన్న సంగతి పాఠకులకు విదితమే. అందులో 18 పంచాయతీలు మాత్రమే ఉన్నాయి. మిగిలిన సచివాలయాలకు వి. ఆర్.ఓలు డిప్యూటేషన్ పై పనిచేస్తున్నారు. అందులో వీ. ఆర్.ఒ.ల అక్రమాలలో భాగంగా ప్రభుత్వ భూములకు ఇష్టారాజ్యంగా పట్టాలు పంపిణీ చేశారు. ఉదాహరణకు వి.కోట టౌన్ వి.ఆర్.ఓ 50వేల రూపాయలు తీసుకొని దరఖాస్తు భూమికి గ్రామకంఠంగా ధ్రువీకారణ పత్రం ఇచ్చారు.దీనిపై విలేకరులు వి.ఆర్.ఓ ను వివరణ కోరగా.. అంతా నా ఇష్టం అంటూ పరుష పదజాలంతో దూషించారు.ఇలాగే నెర్నిపల్లి,దాసర్లపల్లి,కాజీపేటల లో మాజీ ఎమ్మెల్యే చెప్పారని, ఎంపీపీ చెప్పారని ఇష్టారాజ్యంగా తమకు కావలసినవారికి, మరియు కొంతమంది వద్ద లంచాలు తీసుకొని ప్రభుత్వ భూములను దారదత్తం చేశారు. ప్రభుత్వం మారిన తర్వాత అయినా మారారా అంటే అలా జరగలేదు ఇప్పుడు కూడా ప్రభుత్వం మారిన తర్వాత వీఆర్వోలు వారికి కావలసిన వారికి, వారికి కావలసిన ముడుపులు పుచ్చుకొని ప్రభుత్వ భూములను ఏదో రకంగా చేయిస్తూ, ఆలా ఇచ్చిన భూములను ఆన్లైన్లో పెట్టిస్తున్నారంటే రెవిన్యూ అధికారులు ఎంతవరకు తెగించారో అర్థమౌతోంది. కావున ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న నాయకులు ఎమ్మార్వో కార్యాలయంలో ఉన్న అవినీతి ఆరోపణలున్న వీఆర్వోలపై శాఖా పరమైన చర్యలు తీసుకొని అనంతరం బదిలీ చేయాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు

## శిథిలావస్థకు చేరిన ట్రెజరీ కార్యాలయం


- నూతన భవనం నిర్మించాలని డిమాండ్






**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 21** : జగ్గంపేట ట్రెజరీ ఆఫీస్ శిథిలావస్థకు చేరుకుందని తక్షణం నూతన భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ జుత్తుక నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. జగ్గంపేటలో 1992లో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆఫీస్ ప్రక్కన ట్రెజరీ కార్యాలయం నిర్మించారన్నారు. ప్రస్తుతం ఆ కార్యాలయం శిథిలావస్థకు చేరుకుందని దాని పక్కనే ఉన్న తహసిల్దార్ కార్యాలయాన్ని నూతనంగా నిర్మించారే తప్ప ట్రెజరీ కార్యాలయాన్ని పట్టించుకోని నాధుడే కరువయ్యారన్నారు. ప్రస్తుతం ట్రెజరీ కార్యాలయం అంతా బీటలు వారి వర్షం పడినప్పుడల్లా పెచ్చులూడి వర్షపు నీరు కార్యాలయంలోకి చేరుతుంది. పై స్లాబ్ నుంచి నీరు కారుతుండడంతో కార్యాలయ సిబ్బంది కింద బకెట్లు పెట్టి ఆ నీటిని బయట పారబోస్తున్నారు. కార్యాలయం అంతా బీటలు వాడడంతో గోడలన్నీ చమ్మగా తయారై ఇబ్బందికరంగా మారింది. కార్యాలయ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అసలే శిథిలావస్థకు చేరుకోవడం బీటలు వారి వర్షపు నీరు లోపలికి రావడంతో అది ఎప్పుడు పడిపోతుందోనని సిబ్బంది బిక్కుబిక్కుమంటూ ఉంటున్నారు. దీనిపై ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని నాగేశ్వరరావు కోరారు.

## శాకాంబరీ అలంకారంలో నూకాలమ్మ




**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 21** : మండల పరిధిలోని కాండ్రకోట గ్రామంలో భక్తుల పాలిట కొంగు బంగారంలా విరాజిల్లుతున్న నూకాలమ్మ అమ్మవారు ఆదివారం శాకాంబరీ దేవిగా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాఢమాస శుద్ధ పౌర్ణమి సందర్భంగా అమ్మవారి మూలవిరాట్టు, అర్చా మూర్తి, ఆలయ ప్రాంగణం, ఉపాలయాలను వివిధ రకాల కూరగాయలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఒకప్పుడు కరువుకాటకాల సమయంలో దేవతల ఆరాధనను మన్నించిన దేవి శతాక్షితా అవతరించి జీవరాశులన్నింటికి అవసరమైన ఆహారం, కూరగాయలు, పాడి పంటలు. జీవజలాలన్నింటినీ ఆమె శరీరం నుంచి విడుదల చేసి కాపాడిందని, ప్రజలకు కావాల్సిన శాకాలను సృష్టించినందుకు ఆమెను శాకంబరిగా కొలుస్తారని, ఈక్రమంలో శాకంబరీ ఉత్సవాలను అమ్మవారి ఆలయాలలో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఈ సందర్భంగా పండితులు వివరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వస్తున్న నేపథ్యంలో ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు నూకాలమ్మ దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.వి. సూర్యనారాయణ తెలిపారు.

## గురువులకు గురువు వ్యాసభగవానుడు...




**అనపర్తి,పెన్ పవర్,జూలై 21.** ఈ కలియుగమునందు కృష్ణ ద్వైపాయనుడు అను నామముతో పిలవబడేటువంటి ఈ వ్యాస మహర్షి ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున భూమిపై అడుగుడిన రోజు. వేదములను నాలుగు భాగములుగా విభజన చేసి జాతికి అందించారు. అందువలన ఈ ఆషాఢ శుద్ధ పౌర్ణమికి వ్యాస పౌర్ణమి అను పేరు వచ్చిందని గురువోత్తములు రాళ్లపల్లి సుబ్రహ్మణ్య శర్మ పేర్కొన్నారు వ్యాస పూర్ణిమ గురు పూర్ణిమ సందర్భంగా అనపర్తి మండలం రామవరం లో దేవి అమ్మవారి ఆలయంలో చెళ్ళపిళ్ల త్రిమూర్తి శర్మ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వ్యాస పౌర్ణమి నాడు వ్యాస పూజ చేసి వ్యాస స్వరూపముగా వేదవేత్తలు, వేద పండితులు అయినటువంటి గురువుని సత్కరించుకోవడం మనకు పరిపాటిగా వచ్చిన ఆచారమన్నారు. అందుకే మహా గురువులు తాపేశ్వరం గ్రామ వాస్తవ్యులు రాళ్లపల్లి సత్యనారాయణ శర్మ అవధాని కుమారులైనటువంటి సూర్య సుబ్రమణ్య శర్మని గురు పూజ సందర్భంగా సత్కరించుకోవడం జరిగిందని త్రిమూర్తి శర్మ గురువు అనుగ్రహం చేతను వ్యాసా అనుగ్రహం చేతను లోకముల సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని లోక కళ్యాణం కొరకు ఈ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. త్రిమూర్తి శర్మ ఆధ్వర్యంలో గ్రామంలోని భక్తులు ఆధ్యాత్మికవేత్తలు గురుపూజ లో పాల్గొన్నారు.

## జగ్గంపేటలో శాకాంబరీగా శ్రీ సర్వకామదాంబ అమ్మవారు



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 21** : జగ్గంపేట శివాలయంలో శ్రీ సర్వకామదాంబ అమ్మవారు ఆదివారం ఆషాఢ పౌర్ణమి పురస్కరించుకుని శాకాంబరీగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ పురోహితులు కొత్తలంక కామేశ్వరరావు అమ్మవారికి ప్రత్యేక పూజలు, విశేష అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు హాజరై శాకంబరీ మాత రూపంలో ఉన్న శ్రీ సర్వకామదాంబ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

# నంద్యాల నియోజకవర్గం లో జరిగిన గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



**పెన్ పవర్, నంద్యాల, జులై 21:** దేశవ్యాప్తంగా గురుపౌర్ణమి పర్వదినం జరుపుకుంటున్న నేపథ్యంలో ఆదివారం నంద్యాల నియోజకవర్గంలో బైటి పేట చౌడేశ్వరి దేవి ఆలయంలో ఉన్న సాయిబాబా గుడిలో, శ్రీ జంబులా పరమేశ్వరి దేవస్థానం ఎదురుగా ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం నందు, విశ్వ నగర్ నందు గల శ్రీ శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం నందు , పోన్నాపురం కేసీ కెనాల్ దగ్గర ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం నందు , సాంబవరం దగ్గర ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా వారి మందిరం నందు నిర్వహించిన గురుపూర్ణిమ వేడుకల్లో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ప్రజలందరికీ గురుపౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. సత్యం, ధర్మం, దయ, ధ్యానం ద్వారా సమున్నత జీవన గమ్యాన్ని ఏర్పరచుకోవాలన్న వేదవ్యాసుడి ఉపదేశాన్ని అనుసరిస్తూ గురువుల పట్ల అత్యంత గౌరవంతో మెలగాలని, ప్రజలంతా మహోన్నత ఆశయాలతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ఆకాంక్షిస్తున్నట్టు ఫిరోజ్ తెలిపారు .. అలాగే అక్కడ విచ్చేసినటువంటి భక్తాదులకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం పాల్గొని వడ్డించారు .. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఫిరోజ్ గారిని ఘనంగా సన్మానించారు.

## జోరున వానలో జోరుగా మహంకాళి అమ్మవారి బోనాలు సమర్పణ



**వై రామవరం /అడ్డతీగల, పెన్ పవర్,జులై 21 :** జోరున కురుస్తున్న వానను సైతం లెక్కచేయకుండా భక్తులు ఆదివారం మహంకాళి అమ్మవారికి బోనాలను సమర్పించారు.

ఆదివారం గురు పౌర్ణమి, వారాహి నవరాత్రులు సందర్భంగా శ్రీ శివ సాయి భువనేశ్వరి ఆశ్రమంలో కొలువైన మహంకాళి అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించారు.వందలాదిగా భక్తులు, జోరున కురుస్తున్న వర్షాన్ని కూడా లెక్కచేయకుండా పలు గ్రామాల నుండి విచ్చేసి మహంకాళి అమ్మవారి బోనాల జాతర మహోత్సవంలో పాల్గొన్నారు. అమ్మవారికి బోనాల సమర్పణ అనంతరం డప్పు, వాయిద్యాలతో సమీపంలో ఉన్న పెద్దేరులో గంగమ్మ ఒడిలో బోనాలను నిమజ్జనం చేయడానికి ఊరేగింపుగా బయలుదేరారు. పెద్దేరు ప్రమాద స్థాయిని దాటి ప్రవహిస్తున్న ఎటువంటి ప్రమాదకర సంఘటనలు జరగకుండా సాయిరాం గురూజీ, రేణుక ఎల్లమ్మ తల్లి గురూజీ దగ్గర ఉండి భక్తులతో నిమజ్జన కార్యక్రమం పూర్తి చేయించారు. ఆషాఢ మాసంలో గురు పౌర్ణమి సందర్భంగా బోనాలు సమర్పించడం ఎంతో ఆనందదాయకమని మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.



అనంతరం భక్తులు ఆశ్రమం ఆవరణలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

- ఉదయం నుంచి రాత్రి వరకు భజనలు, ప్రత్యేక పూజలు
- సాయి నామస్మరణతో మార్మోగిన ఆలయాలు



**పెద్దాపురం, పెన్ పవర్, జూలై 21:** పెద్దాపురం పట్టణ, మండల పరిధిలోని గ్రామాల్లో ఆషాఢ శుద్ధ పౌర్ణమి తిథి సందర్భంగా ఆదివారం గురుపౌర్ణమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయాలను పచ్చటి తోరణాలు, పలురకాల సుగంధభరిత పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. వేకువజాము నుంచి బాబావారికి మేలుకొలుపు, కాక డ హారతి, పలు రకాల అభిషేకాలు, ప్రత్యేక పూజలు, నూతన వస్త్రాలంకరణలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. షిరిడీ సాయినాథుడి ఆలయాలన్నీ భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయాయి. ఓం సాయి శ్రీసాయి జయ జయ సాయి అంటూ సాయి నామస్మరణలో బాబా మందిరాలు ఉదయం నుంచి మారుమోగాయి. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు డ్వాక్రా యానిమేటర్స్ వినతి



**జగ్గంపేట, పెన్ పవర్ జూలై, 21:** స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం జగ్గంపేట నియోజకవర్గ డ్వాక్రా యానిమేటర్స్ జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు సంవత్సరాల కాల పరిమితి గల సర్క్యులర్ ను రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, పదిలక్షల వరకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, మాకు రావలసిన బకాయి వేతనాలు చెల్లించాలని, మా ఉద్యోగస్తులను అక్రమంగా తొలగించవద్దని, రాజకీయ వేధింపులు కూడా ఆపాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనిపై ఎమ్మెల్యే నెహ్రూ సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల అధ్యక్షురాలు ఈశ్వరి, గోకవరం మండల అధ్యక్షురాలు ప్రమీల, గండేపల్లి మండల అధ్యక్షురాలు అమ్మాజి కిర్లంపూడి మండల అధ్యక్షురాలు మేరీ నాలుగు మండలాల యానిమేటర్స్ పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ నిధులను తక్షణమే విడుదల చేయాలి- ఏపీ రైతు సంఘం డిమాండ్.



**నందికొట్కూర్, జులై 21,పెన్ పవర్**

అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా నాయకుడు పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు పెట్టుబడి సహాయం కింద 20 వేల రూపాయలు తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే అందిస్తామని, గత ప్రభుత్వంలో రైతులకు 13500 ఇస్తున్నారని, మా ప్రభుత్వం అధికారం వచ్చిన వెంటనే 20000 రూపాయలు ఇస్తామని హామీని ఇవ్వడం జరిగిందని, ఆ హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ఖరీఫ్ సీజన్ స్టార్ట్ అయ్యి నెల రోజులు కావస్తుందని ఎరువులు, పురుగుల మందులు కొనుగోలు చేయడానికి విత్తనాలకు పెరిగిన ధరలకు రైతులు ఇబ్బంది పడుతున్నారని పెట్టుబడి పెట్టడానికి ప్రైవేటు అప్పులు చేస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 20వేల రూపాయలు రెండు విడతలుగా మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కటపోగు సోమన్న కే సుధాకర్ షేక్షావలి సుధాకర్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# గురు సమానులు సద్గురు సాయి బాబా....

- ఎమ్మెల్యే నల్లమిల్లి...

**అనపర్తి,పెన్ పవర్,జులై 21.** ఈ కలియుగంలో అవధూతగా అవతరించి సమాజం సన్మార్గంలో నడిపించే గురువుగా సద్గురు సాయి బాబా మహిమాన్వితుడని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం గురు పౌర్ణమి సందర్భంగా రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు ముందుగా అనపర్తి మండలం రామవరం అయ్యప్ప సహిత శిరిడి సాయి ఆలయంలో, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూర్ణ కుంభంతో స్వాగతం పలికి స్వామి వారి సన్నిధికి తోడుకొని వచ్చి పూజలు నిర్వహించి పూలమాలలు దుశ్శాలువాలతో దంపతులను ఘనంగా సత్కరించారు అనంతరం ఆయనకు సాయిసచ్చరితమనే గ్రంథాన్ని బహుకరించారు. అలాగే నియోజకవర్గ కేంద్రమైన అనపర్తి శేషగిరిరావుపేట బాబా గుడి కి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింత ప్రకాశ్ రెడ్డి కుటుంబ సభ్యులు రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులకు నూతన వస్త్రములు సమర్పించి పూలమాలలు దుశాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాలలో గురువులకు తప్ప మరి ఏ ఇతర వ్యక్తులకు వారంతా గొప్పవారైనా సన్మానాలు చేయవద్దని కమిటీకి సూచించారు. ఒక గురువులు మాత్రమే ఆలయాలలో సన్మానాలకు సత్కారాలకు అర్హులన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కర్రి శేషారత్నం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సిరసపల్లి నాగేశ్వరరావు గ్రామ ప్రముఖులు తమలంపూడి సుధాకర్ రెడ్డి, వంటిని సూర్య ప్రకాష్, పడాల కళ్యాణి రెడ్డి, గ్యాస్ కంపెనీ సాంబశివరెడ్డి కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి గోపి పరామర్శ



**పోడూరు, పెన్ పవర్, జులై-21:** పెనుమదం గ్రామానికి చెందిన వైకాపా సీనియర్ నాయకుడు బొడ్డు బాబి ఇటీవల రహదారి ప్రమాదంలో గాయాలపాలయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం వైకాపా పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జి గుడాల శ్రీహరిగోపాలరావు(గోపి) పెనుమదం ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీసీసీబీ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, నాయకులు విల్సన్బాబు, కొల్లు వెంకట్రావు, అడబాల సత్తిబాబు, సురేష్ కోరుకొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మధుమణి ఆసుపత్రి సేవలు ప్రశంసనీయం - నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.

- 3 పేజి తరువాయి

అందుబాటులో వైద్యం అందించడం అభినందించదగిన విషయమన్నారు. పేదలకు ఖరీదైన ఉచిత శస్త్ర చికిత్సల సేవలు అందించడం ఈ ప్రాంత ప్రజలకు గొప్ప వరం అన్నారు రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ మధుమణి ఆసుపత్రి సేవలు, డాక్టర్ మధుసూదన్ రావు సామాజిక ,వైద్య, విద్యా సేవలు వైద్యులందరికీ ఆదర్శప్రాయం అన్నారు. అనంతరం మధుమణి ఆసుపత్రి తరుపున అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో నంద్యాల 12వ వార్డు కౌన్సిలర్ కంటే శ్యామ్ సుందర్ లాల్, డాక్టర్ నాగమణి, డాక్టర్ మణిదీప్, డాక్టర్ రోహిత్, నంద్యాల ఐఎంఏ నాయకులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ జఫరుల్లా, మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న ఉసేని , గాలి చంద్రశేఖర్ , దీపక్ రెడ్డి , సుధాకర్ , అలీ మరియు మధుమణి కుటుంబ సభ్యులు డాక్టర్ మధు ప్రీతి ,సింధూ, బొగ్గరపు నాగరాజు ఉచిత శస్త్ర చికిత్స శిబిరంలో ఆపరేషన్ చేయించుకోబోయే ప్రజలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.